- మహబూబ్‌నగర్, నారాయణపేటలో ఉత్సాహంగా వేడుకలు
- రంగులు చల్లుకొని మురిసిన చిన్నారులు
- ర్యాలీలు నిర్వహించి యువకుల డ్యాన్స్‌లు
- కోలాటాలు, ఉట్లుకొట్టి అలరించిన మహిళలు
- శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్‌లో డ్యాన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

హోలీ.. రంగేళి

చిన్నా పెద్ద తారతమ్య బేధం లేకుండా.. కులమతాలకు అతీతంగా జరుపుకొనే కలర్‌ఫుల్ పండుగ హోలీ.. మహబూబ్‌నగర్, నారాయణ పేట జిల్లాల్లోని పల్లె, పట్టణం శుక్రవారం రంగులమయంగా మారాయి.. చిన్నారులు, యువతీ యువకులు, మహిళలు, వృద్ధులు సైతం రంగులు చల్లుకొని ఆనందోత్సహాలతో గడిపారు. యువకులు పాటలను డ్యాన్స్‌లు చేశారు. మహిళలు బొడ్డెమ్మలు వేశారు. పండుగ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్‌లో ఎమ్మెల్యే శ్రీహరి, నారాయణపేటలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌తోపాటు పలువురు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

– నమస్తే నెట్‌వర్క్, మార్చి 14

మహబూబ్‌నగర్‌లోని రాంనగర్ కాలనీలో..

నారాయణపేట : ఎస్పీకి రంగు వేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మక్తల్ : హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

హోలీ సంబురాలలో న్యాయవాదులతో కలిసి పాల్గొన్న జిల్లా జడ్జి పాపిరెడ్డి

దేవరకద్ర : బస్వాయిపల్లిలో హోలీ వేడుకల్లో ఉపాధి కూలీలు

మహబూబ్‌నగర్‌లోని సాంబశివాలయం వద్ద హోలీ ఆడుతున్న మహిళలు

జడ్చర్లలో హోలీ ఆడుతున్న ముదిరాజ్ సంఘం యువకులు

మరికల్ చౌరస్తాలో డ్యాన్స్ చేస్తున్న యువకులు

మహబూబ్‌నగర్‌లోని హనుమాన్‌నగర్‌లో హోలీ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

మహబూబ్‌నగర్ అర్బన్ : హోలీ వేడుకల్లో పాల్గొన్న పెద్దలు, చిన్నారులు

ధన్వాడ : హోలీ ఆడుతున్న యువకులు

మహ్మదాబాద్ : వేడుకల్లో పాల్గొన్న యువకులు

బాలానగర్‌లో డ్యాన్స్ చేస్తున్న యువకులు

మూసాపేటలో రంగులు చల్లుకుంటున్న యువకులు

హన్వాడ : పేక్‌పల్లిలో రంగులు చల్లుకుంటున్న మహిళలు

భూత్పూర్ : వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఊట్కూర్ మండలం బిజ్వారంలో వేడుకల్లో పాల్గొన్న యువకులు

నవాబ్‌పేట : రుక్కంపల్లిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు

60 గొర్రెపిల్లలు మృత్యువాత

ఊట్కూర్, మార్చి 14 : మండలంలోని ఓబులాపూర్ శివారు అడవిలో జరిగిన అగ్ని ప్రమాదంలో గొర్రెపిల్లలు మృత్యువాత పడిన ఘటన చోటుచేసుకున్నది. బాధితుల కథనం మేరకు.. ఊట్కూర్‌కు చెందిన గొర్రెల కాపరులు కురువ అయ్యలప్ప, బలరాం, జన్నప్ప, ఎర్ర కొండప్ప, తిప్పన్న గొర్రెలను మండలంలోని ఓబులాపురం శివారులో శుక్రవారం మేతకు వదిలారు. 70వరకు గొర్రె పిల్లలను వెటర్నరీ అధికారి భీంరెడ్డి వ్యవసాయ పొలంలో ఇనుప కంచె పెట్టి అందులో ఉంచారు. కుక్కలబారిన పడకుండా రక్షణగా చుట్టూ పెద్ద మొత్తంలో ఇనుపకంచెను ఏర్పాటు చేసి దాని చుట్టూ కంపను వేశారు. ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దాదాపు 60 గొర్రెపిల్లలు మృత్యువాత పడినట్లు బాధితులు తెలిపారు. రూ.3లక్షల నష్టం వాటిల్లిందని మాదాసి కురవ సంఘం జిల్లా నాయకులు గోవిందప్ప, ఆశప్ప వెల్లడించారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

తిరుమలనాథస్వామికి మాజీ మంత్రి పూజలు

హన్వాడ, మార్చి 14 : మండలంలోని యారోనిపల్లి ర్యాకమకొండ తిరుమలనాథస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తిరుమలనాథస్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో రూ.8లక్షలతో కల్యాణ మంటపం, రూ.20లక్షలతో మాదారం గ్రామం నుంచి ఆలయం వరకు సీసీరోడ్డు, బోర్లు వేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ చెన్నయ్య, మాజీ జెడ్పీటీసీ నరేందర్, నాయకులు జంబులయ్య, చెన్నయ్య, మధవులుగౌడ్, నాగన్న, శ్రీనివాసులు, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆలయానికి వెళ్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వైభవంగా అమ్మవారి కల్యాణం

పాలమూరు/మరికల్, మార్చి 14 : మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ కల్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. పద్మశాలీ సంఘం సభ్యులు సాంప్రదాయ దుస్తులు ధరించి భజన, కోలాటలతో శోభాయాత్రగా బయలుదేరి అమ్మవారికి చీర,సారె,ఒడిబియ్యం సమర్పించారు. కాగా, మరికల్ మండలంలోని పల్లెగడ్డ నుంచి మన్యంకొండకు శ్రీవారి భక్త బృందం సభ్యులు భజనలు చేసుకుంటూ శుక్రవారం పాదయాత్ర చేపట్టారు.

రామలింగేశ్వరస్వామి ప్రభోత్సవం..

మూసాపేట, మార్చి 14 : దక్షిణకాశీగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి వారి ప్రభోత్సవ వేడుకను నిర్వహించారు.

మెడికల్ ఆఫీసర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్, మార్చి 14 : మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలోని ఏఆర్‌టీ సెంటర్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన మెడికల్ ఆఫీసర్ ఉద్యోగం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.

ఈనెల 20వ తేదీ సాయంత్రం 4గంటల వరకు ప్రభుత్వ జనరల్ దవాఖానలోని ఏఆర్‌టీ సెంటర్‌లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో ఎంబీబీఎస్ రిజిస్టర్ అయ్యి, హెచ్ ఐవీకి సంబంధించిన శాఖలో మూడేండ్ల అనుభవం ఉండాలన్నారు. వేతనం రూ.72వేల వరకు ఉంటుందని, ఆభ్యర్థులు దరఖాస్తులను అందించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మూసాపేట, మార్చి 14 : జానంపేట జాతీయ రహదారిపై మోటర్ సైకిల్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. అడ్డాకులకు చెందిన వన్నం నాగరాజు స్నేహ పరిశ్రమలో పనిచేసేవాడు. వాసు అనే వ్యక్తితో కలిసి మూసాపేట మండలంలోని జానంపేట శివారులో నిర్మించిన స్నేహ పరిశ్రమ నుంచి అడ్డాకులకు వెళ్తున్నారు. మార్గమధ్యలో జానంపేట జాతీయ రహదారి చక్రాపూర్ స్టేజీ మలుపు వద్ద కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. కాగా, తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారి ఆర్థికస్థితి బాగాలేకపోవడంతో అడ్డాకుల గ్రామస్తులు వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయం అందజేశారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

- కళ్లను దానం చేసిన కుటుంబ సభ్యులు

నవాబ్‌పేట, మార్చి 14 : మండలంలోని లింగంపల్లికి చెందిన కొంగళ్ల బాల్‌రాజ్(25) అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు, ఎస్సై కథనం ప్రకారం.. లింగంపల్లికి చెందిన బాల్‌రాజ్ బొలేరో వాహనం కొనుగోలు చేసేందుకు అప్పు చేశాడు. అలాగే ద్విచక్రవాహనం సైతం కొనుగోలు చేసేందుకు అప్పు చేసినట్లు ఎస్సై వివరించారు. సుమారుగా రూ.8లక్షల అప్పు కాగా, ఇటీవల అప్పు ఇచ్చిన వారు అడుగుతుండడంతో అప్పుల బాధలు తాళలేక గ్రామ శివారులోకి తన బొలేరో వాహనాన్ని తీసుకెళ్లి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కాగా, బాల్‌రాజ్ మృతిచెందిన తర్వాత అతడి కళ్లను హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖానకు మృతుడి తల్లి యాదమ్మ అంగీకారం మేరకు మాజీ ఎంపీపీ శీనయ్య, గ్రామ పెద్దల సమక్షంలో దానం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), మార్చి 14 : చిన్నచింతకుంట మండలం ఫర్దీపూర్‌కు చెందిన సింగసాని మహేశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాము బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు స్వామి, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

బాలానగర్, మార్చి 14 : బాలానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వృద్ధుడు(66) మృతిచెందినట్లు స్టేషన్ మాస్టర్ నీరజ్‌కుమార్ తెలిపారు. ఘటనా స్థలాన్ని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఐజాక్ పరిశీలించారు. స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మహబూబ్‌నగర్ మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుడు యాదిరెడ్డిపల్లికి చెందిన నిరంజన్(సాయిరాం)గా గుర్తించినట్లు తెలిపారు. రైల్వేస్టేషన్ సమీపంలోని రైస్‌మిల్లులో ఉంటూ భిక్షమెత్తుకుని జీవనం సాగించేవాడని తెలిసింది.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మహ్మదాబాద్, మార్చి 14 : మండలంలోని ముందలితండా శివారులో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైనట్టు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. వారం రోజుల కిందట వృద్ధురాలు మృతిచెంది ఉండవచ్చని, మృతదేహాన్ని మహబూబ్‌నగర్ దవాఖాన మార్చురీకి తరలించి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.